సంభాషణని శ్రద్ధగా విన  న.
''ఇంతకీ ప్రమోషన్  వరికిస్తారు?''
''ఎవరికీ మన కాక  వుకే. పాపం కుర్రాడు చాలా కష్టపడుతున్నాడు. నకోసం చాలా ఖర్చుపెడుతున్నాడు''
''అలాంటి పిచ్చి  యాలేవీ తీసుకోవద్దంటోంది. ఈ కాకారావు  మోషన్ వచ్చి వేరే ఊరెళ్లిపోతే మనకు ఇలాంటి పనులు చేసి పెట్టేవాళ్ళు మరలా దొరుకుతారా?''
''నిజమేనేవ్. నేనంత దూరం ఆలోచించలేదు''
ఆ మాట వినేసరికి కాకారావు ఖంగుతిన్నాడు. మర్నాడు చూసుకున్నాడు, ప్రమోషన్ లిస్టులో తన పేరు లేదు. ఇంతకాలం ఎంత పొరపాటు చేశాడో గ్రహించాడు. యజమాని సేవలకు వినియోగించిన సమయమంతా ఆఫీసు పని చేసినట్లయితే ఎంత బావుండేది అనుకున్నాడు.
వెంటనే తన పేరుని కె.కె.రావుగా మార్చుకున్నాడు. కేర్‌లేస్ కామేశ్వరరావు అయిపోయాడు. యజమానిని లెక్కచేయడం లేదు. ఇప్పుడు అతని ఆదర్శం కాకికాదు, కోకిల.

**-రాధిక (కాకినాడ)**

## థండర్‌బోల్ట్

**"రఘు..హైంద వి మీద నీ అభిప్రాయం ఏమిటి?" అన్నంలోకి కొత్త అవకాయ వడ్డిస్తూ డిగింది అమ్మ. ఆవందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాను.**

హైందవి మా పక్క టాలో వుంటుంది. మా అమ్మ మాటల్లో చెప్పాలంటే క పుగోలు పిల్ల..వాకైతే అందం అక ణ కలబోసిన బాపూ బొమ్మ. మే ము ఆర్నెళ్ళక్రితం ఈ ఇంట్లో మారిన మరుసటి రోజు ''మీర ా కొత్తగా ఈ ఇంట్లోకి వచ్చింది?'' అంటూ తనని తను పరిచయం చేసుకుని మమ్మల్ని పరిచయం చే కుంది.

ఆ రోజు నుండి మా అమ్మకి అన్ని పనుల్లో సహాయం చేస్తోంది. లవ్ ఎట్ ఫస్ట్‌సైట్ అన్న ఆ పిల్లని చూడగానే అను భవంలోకి వచ్చింది. తన ప్రవర్తనతో అందచందాలతో మా దగ్గర నూ కి నూరు మార్కులు కొట్టేసింది నను.

నేనే హైందవి గురించి అమ్మకి చెబుదామనుకున్నాను. ఆమెని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నానని. అమ్మే ఆ ప్రస్తావన తేవడం నాకెంతో సంతోషాన్ని కలగజేసింది.

''ఏరా..చెప్పవే'' అంది.



''హైందవి చాలా మంచిది, తెలివైనదీ..ఎలాకీదీను. ఆమెని చేసుకున్న వాడెవడైనా సుఖపడతాడు. భర్త ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి సహాయ సహకారాలు పుష్కలంగా అందించగల నేర్పు..ఇంటిని చక్కదిద్దుకోగల ఓర్పు వున్న పిల్ల'' అన్నాను.వేడి వేడి అన్నంలో నెయ్యి వేసుకుని అవకాయ ముక్క నంజుకుంటూ..మా అమ్మకి నా కోరిక నర్మగర్భంగా చెప్పినందుకు నన్ను నేనే మనసులో అభినందించుకుంటూ.

''అవున్రా..నువ్వు ఇవే మాటలు మీ ఆఫీసులో పనిచేసే శ్రీధర్ దగ్గర అనా్రా..వాళ్ళు పోయిన వారం హైందవిని చూసుకెళ్ళార్ట. ఆ అబ్బాయిది మీ ఆఫీసేనని పొద్దున మాటల సందర్భంలో తెలిసింది. పాపం ఆ పిల్ల మంచితనం గురించి మనకు తెలిసిన రెండు ముక్కలు చెబితే..హైందవి ఆక ఇంటిదవుతుంది. ఏమంటావ్రా!'' అంది.

నాకు పొరబోయింది. అమ్మ నా తలమీద కొడుతూ ''కొత్త అవకాయ కదా..కారంగా వుంటుంది. కాస్త నిదానంగా తిను'' అంది.

**-ప్రతాప వెంకట సుబ్బారాయుడు (సికింద్రాబాద్)**




